TIMES OF VARTHA (29-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/29/2024 6:18 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శుక్రవారం, 29 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 114 పేజీలు 08 వెల : 6/-


## హరీశ్, కేటీఆర్‌లది
# నా స్థాయి కాదు

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ గురుకులాల గురించి మాట్లాడితే తాను జవాబు ఇవ్వనని, వాళ్లది తన స్థాయి కాదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. గురుకులాలపై కేసీఆర్ వచ్చి మాట్లాడితే తాను సమాధానం చెబుతానన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని క్లాక్‌టవర్ కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడు తూ.. కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని రూ.7లక్షల కోట్లు అప్పుచేసి ఫామ్‌హౌసలో పడుకున్నారని విమర్శించారు. రూ.30వేల కోట్లతో నిర్మించనున్న రీజనల్ రింగ్ రోడ్డు శంకుస్థాపనకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఆహ్వానిస్తామని చెప్పారు. డిసెంబరు 7న నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు,



నల్లగొండలోని వైద్య కళాశాలను సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభోత్సవం చేయించనున్నట్లు ఆయన చెప్పారు.

# ప్రశ్నిస్తే కేసులా?

- బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్టు చేస్తారా? దేనికీ విజయోత్సవాలు?
- పండుగలు మీకు..పస్తులు రైతులకు?
- కమలం, హస్తం కలిసి పనిచేస్తున్నాయి
- రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తిన కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజా పాలనలో ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సమస్యలపై సర్కారును నిలదీస్తే నిర్బంధిస్తారా? అని ధ్వజమెత్తారు. “రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్ఠం చేసి.. లగచర్ల రైతులను జైలుపాలు చేసి.. అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా రైతు పండుగలు?” అని కేటీఆర్ రేవంత్ సర్కారుపై మండిపడ్డారు. పండుగలు మీకు.. పస్తులు రైతులకా? అని నిలదీశారు. చెప్పింది బారణా.. చేసింది చారణా అని ఎద్దేవా చేశారు. కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు.. నిబంధనల పేరిట కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేయకపోవడంతో అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారని చెప్పారు. అబద్ధానికి అంగీ, లాగు తొడిగితే అది



కాంగ్రెస్ సర్కారని దుయ్యబట్టారు. “దేనికి విజయోత్సవాలు? రైతును నిండా ముంచినందుకా? వ్యవసాయాన్ని ఆగం చేసినందుకా? నీ గుడ్డిగుర్తులు, కాకి లెక్కలు, కల్లబొల్లి కబుర్లతో ఎల్లకాలం కాలం వెళ్లదీయలేవు” అని సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఎక్స్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. బడి పిల్లలకు బాసటగా నిలిచిన బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. పురుగుల అన్నం పెడుతున్నారని ప్రశ్నిస్తే కేసులు పెడతారా? అని నిలదీశారు. బీఆర్ఎస్వీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. “మోదీ గారూ.. కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగానే

మిగతా 8లో..

## మంత్రి కొండా సురేఖకు
# నాంపల్లి కోర్టు సమన్లు



**డిసెంబరు 12న విచారణకు హాజరు కావాలంటూ ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సినీ నటి సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు ఆమెకు సమన్లు జారీ చేసింది. ఇందుకు సంబంధించి నటుడు అక్కినేని నాగార్జున కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. గురువారం ఆ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబరు 12కు వాయిదా వేసింది. ఆ రోజు విచారణకు హాజరు కావాలంటూ మంత్రిని ఆదేశించింది.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలి

- పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి : కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆగ్రహం
- బాధ్యులపై వేటేయాలని ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలనీ, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై గురువారం హైదరాబాద్‌లో సీఎం పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలనీ,.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. అనేక సార్లు ఆదేశాలిచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు రుజువైతే వారిని విధుల నుంచి తొలగించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల



సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారనీ, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామనీ, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు.

మిగతా 8లో..

## పాత పద్ధతిలోనే టెన్త్ మార్కులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పదో తరగతి మార్కుల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు రాత పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూ ర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024 25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇకపై విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్లెట్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. సైన్స్ సబ్జెక్టులో ఒక్కో పేపర్‌కు 12 పేజీల ఆన్సర్ షీట్ ఇస్తారు. ఈ మేరకు మార్పులతో కూడిన ఉత్తర్వులను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం విడుదల చేశారు.

మిగతా 8లో..

# సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం

- వలసల జిల్లాకే వలసలు రావాలి
- మిగతా రుణమాఫీ, రైతుభరోసాపై 30న సీఎం ప్రకటన : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- దుర్భర ఆర్థిక పరిస్థితుల్లోనూ రైతు రుణమాఫీ చేశాం :ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి
- రైతుల పండుగను చూస్తుంటే ఆనందం వేస్తోంది : ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ
- అమిస్తాపూర్‌లో ‘రైతు పండుగ’ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చే కొత్త వంగడాలతోపాటు కొత్త వ్యవసాయ విధానాలతో సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలోని అమిస్తాపూర్ గ్రామంలో మూడ్రోజులపాటు (28-30వరకు) నిర్వహిస్తున్న ‘రైతు పండుగ’ను గురువారం మంత్రి ప్రారంభించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రైతులపై భారం పడకుండా అధునాతన వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఈ సంబురాలలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులందరూ కొత్తకొత్త పంటల సాగుకు ముందుకు రావాలని

మిగతా 8లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
29-11-2024


## నేడు ప్రతిష్ఠాత్మకంగా 'దీక్షాదివస్'




### బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు

### గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలి

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న జీవన్ రెడ్డి తెలిపారు. దీక్షాదివస్ కోసం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీక్ష దివస్ సందర్భంగా ఉదయం 10 గంటలకు వినాయక్ నగర్ లో గల అమరవీరుల స్థూపానికి నివాళులర్పించే కార్యక్రమము జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటలకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూల మాల వేసే నివాళులు అర్పిస్తామని జీవన్ రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ లో దీక్ష దీవాస్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీక్షాదివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

### పి వై ఎల్, పి ఓ డబ్ల్యు డిమాండ్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న మౌలిక వసతి సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని పి వై ఎల్, పి ఓ డబ్ల్యు డిమాండ్ చేసింది. ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల గురించి సర్వే చేయడానికి వెళ్తే అక్కడి సిబ్బంది అడ్డుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పీ.వై.ఎల్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎం. సాయిబాబా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, సిబ్బంది కొరత, పేషెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయాలని పి వై ఎల్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా జిల్లా జనరల్ ఆసుపత్రికి వెళితే అక్కడి సెక్యూరిటీ సిబ్బంది, అధికారులు, డాక్టర్లు కనీసం పేషంట్లతో మాట్లాడడాన్ని కూడా అడ్డుపడటం, పోలీసులతో, సెక్యూరిటీ సిబ్బందితో దౌర్జన్యంగా బయటకు పంపడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించకుండా, డాక్టర్లు సమయపాలన పాటించకపోవడం, సరియైన పరికరాలు లేకపోవడం, త్రాగునీరు అన్ని అంతస్తులలో అందుబాటులో ఉంచకపోవడం, పరిశుభ్రతను పాటించకపోవడం వంటి తీవ్ర సమస్యలు ఉన్నాయన్నారు. వైద్యం కొరకు వచ్చిన ప్రజలకు కనీసం సరిపడా టాబ్లెట్లు లేవన్నారు. బయట కొనుక్కోమని సిబ్బంది చెప్పడం సిగ్గు చేటన్నారు. స్ట్రెచ్చర్, వీల్ చైర్లు సరిపడా లేవన్నారు. పేషంట్లను వారి బంధువులే నడిపించుకుంటూ తీసుకెల్లె పరిస్థితి ఉందన్నారు. అంతేకాకుండా లిఫ్ట్ లు అన్ని పనిచేయడం లేదన్నారు. సమస్యలకు నిలయంగా మారిన జిల్లా జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించకుండా సమస్యలనూ తెలుసుకొనే అవకాశం ఇవ్వకుండా వ్యవహరించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి సమస్యలపై, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది వైఖరిపై ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు అమూల్య, రజిత, లలిత, పివైఎల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దండు మహేష్, ఉపాధ్యక్షులు మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం ద్వారా ఏకాగ్రత సాధించవచ్చు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

విద్యార్థి దశ నుంచే ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవడం వల్ల ఏకాగ్రత పెరిగి ఉన్నత స్థాయి కి చేరుకోవచ్చని ధ్యాన ప్రచారకురాలు పిరమిడ్ మాస్టర్ రజిత అన్నారు. బుధవారం బోధన్ పట్టణం లోని జూనియర్ కళాశాల మైదానం లో బిసి విద్యార్థుల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా కారులకు ధ్యానం పట్ల అవగాహన కల్పించారు. ధ్యానం ఏకాగ్రతను పెంచుతుందన్నారు. ఏ రంగంలో నైనా ధ్యానం చేసే వ్యక్తులకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కావని అన్నారు.క్రీడా కారులు ధ్యానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కొంత సేపు క్రీడాకారులతో ధ్యానం చేయించారు.

# సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేసినప్పుడే ప్రజలందరికీ న్యాయం

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమానత్వం సామాజిక న్యాయం కోసం కృషి చేసినప్పుడే ప్రజలందరికీ న్యాయం చేకూరుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిఏ. రమేష్ బాబు ఉన్నారు. జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం కొరకు పోరాటం చేసిన జ్యోతిబాపూలే వర్ధంతిని వహించిన మాత్రాన సరిపోదని ప్రభుత్వాలు సమాజంలో ఉన్న పేద, ధనిక వ్యత్యాసాలను తగ్గించినప్పుడే న్యాయం జరుగుతుందని, మనువాద సిద్ధాంతాన్ని అనుసరించి వివక్షత కొనసాగేటట్లుగా బిజెపి ప్రభుత్వం విధానాలను అనుసరిస్తున్నదని, ఫలితంగా మహిళల పట్ల చులకన భావం, వివక్షత అట్టడుగు వర్గాలు అయిన దళితులు బలహీన వర్గాల పట్ల నేటికీ వివక్షత కొనసాగుతుందని అన్నారు. వారి జీవన ప్రమాణాలు పెంచడానికి పాలు ఉపాధి అవకాశాలను పెంచటానికి కానీ సౌకర్యాలను రాయితీలను కల్పించడానికి కానీ కృషి చేయకుండా కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు ప్రజాధనాన్ని కట్టబెట్టడం మూలంగా దేశంలో పేదరికం నిరుద్యోగం మరింత పెరిగి వివక్షత కొనసాగుతుందని, మనువాదం సూచించినట్టుగా మహిళల పట్ల ద్వేషం అణిచివేత పెరిగిపోతుందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలందరూ సమైక్యంగా సమానత్వం సామాజిక న్యాయం కొరకు పోరాటాల్లోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, నాయకులు నరసయ్య, విగ్నేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/డిచ్పల్లి

డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, వాటిపై తప్పనిసరిగా మూతలు బిగించాలని, ఏ దశలోనూ ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రతి రోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. భోజనం వండిన తరువాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సరఫరా జరిగితే వెంటనే తహశీల్దార్ దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు

### ముఖ్యఅతిథిగా ఆదరణ సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబరాలు 2024 జిల్లా స్థాయి సైన్స్ టెస్టును స్థానిక ఎస్.ఎస్.ఆర్ డిస్కవరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ జడ్జి పద్మావతి, ప్రొఫెసర్ పున్నయ్య, చెలిమెల రాజేశ్వర్, శ్రీహరి ఆచార్య హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జి పద్మావతి మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం ను అలవరుచుకోవాలని, శాస్త్రీయ దృష్టితో ఆలోచించిలని, అదేవిధంగా ప్రశ్నించే తత్వం అలవరుచుకోవాలని సూచించారు. ఈ సైన్స్ టెస్ట్ పోటీలో విజేతలుగా జెడ్.పి.హెచ్.ఎస్. కోటగిరి తెలుగు మీడియం, జెడ్.పి.హెచ్.ఎస్. గర్ల్స్ నవీపేట్, మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్, ఎస్.ఎస్.ఆర్ జన్నెపల్లి స్కూల్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులి జైపాల్, చెలిమెల పద్మ, కే. పండరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, నీరజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ టోర్నీకి జిల్లా జట్టు ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ లో గల జావిద్ భాయ్ స్టేడియం వేదికగా నిర్వహించనున్న 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొనే జూనియర్ మహిళా హ్యాండ్ బాల్ తుది జట్టు ఖరారైంది. నిజామాబాద్ జిల్లా హాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సన్నద్ధ శిబిరం గురువారంతో ముగిసింది.తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ నేతృత్వంలో ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు ఆర్మూర్ లో జరగబోయే 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ జూనియర్ మహిళా హ్యాండ్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొనబోయే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు శిక్షణ శిబిరం ఆర్మూర్ లోని జాయిద్ భాయ్ మినీ స్టేడియంలో విజయవంతంగా ముగిసింది. రాష్ట్రస్థాయిలో పాల్గొనే జిల్లా జట్టు సభ్యుల జాబితాను జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఖరారు చేసింది. ఎంపికైన ఈ జట్టు ఈనెల 29 నుంచి డిసెంబర్ ఒకటి వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి జూనియర్ గర్ల్స్ అండ్ బాయ్స్ టోర్నమెంట్లో ఈ జట్టు పాల్గొంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజా సురేందర్, కోశాధికారి ఘట్టడి రాజేష్, నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, నాగేష్, శ్యామ్, మాధురి, సంతోష్ ఠాకూర్, చిన్నయ్య, నాగేష్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుందాం

### భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాబోయే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గతంలో కంటే అత్యధిక సీట్లు సాధించి మేయర్ సదానాన్ని కైవసం చేసుకుందామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు పిలుపునిచ్చారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ఖిల్లా రామ్ మందిర మండల పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాలం రాజు మాట్లాడుతూ పార్టీ సంస్థగత నిర్మాణంలో భాగంగా ఖిల్లా రామ్ మందిర్ మండలంలో పార్టీ ఇచ్చిన టార్గెట్ కంటే ఎక్కువగా సాదారణ సభ్యత్వం జరిగిందన్నారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నూతన పోలింగ్ బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత పటిష్టంగా చేయాలని చెప్పారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో గతంలో గెలిచిన 28 సీట్ల కంటే ఎక్కువ సీట్లు గెలిచి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకునేలా కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలో గెలుపు కోసం కార్యకర్తలు ఎలా కృషి చేశారో అలాగే కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పుట్ట విరేంధర్, నాగా రాజు, మఠం పవణ్, సుందర్ సింగ్ రాథోడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్‌యూ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పి.డి ఎస్.యూ రాష్ట్ర బృందాన్ని గిరిజన రైతు కుటుంబాలను కలవకుండా వికారాబాద్ జిల్లా పరిధిలో పోలీసులు బస్సులోకి దూరి నాయకులను అరెస్ట్ చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్ల లో ఫార్మా సిటి కంపెనీకి గిరిజన రైతుల భూములను అక్రమంగా లాక్కోవడం సరైనది కాదని పి.డి.ఎస్.యూ నాయకులు అన్నారు. నిజామాబాద్ నుంచి వెళ్లిన పి.డి.ఎస్.యూ నాయకులను అరెస్టు చేసి వికారాబాద్ జిల్లా పరిగిలో అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెట్టుబడిదారుల కంపెనీల కోసం గిరిజన రైతుల భూములను లాక్కోవడం సరైనది కాదని, అమాయక రైతుల పైన క్రిమినల్ కేసులు నమోదుచేసి అరెస్టు చేయడాన్ని మేము ఖండిస్తున్నామన్నారు. వారి బాధలను, ఆవేదనను అర్థం చేసుకొని పరామర్శించడానికి వెళ్లిన పి.డి.ఎస్.యూ రాష్ట్ర బృందాన్ని అడ్డుకోవడం సరైంది కాదని, అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని, గ్రామాలలో పోలీస్ క్యాంపులని ఎత్తివేయాలని, ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్నారపు రాజేశ్వర్, సహాయ కార్యదర్శి జి. మస్తాన్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నాయకులు మల్లేష్, బాను, శ్రీకాంత్, అశోక్, ఆసిఫ్, అక్షయ్, రవీందర్, రహీం, తదితరులు అరెస్టు అయ్యారు.

## సీఎం కప్ క్రీడలు నిర్వహించి ప్రతిభను వెలికి తీయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డివైఎస్ఓ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సీఎం కప్ 2024 క్రీడలు నిర్వహించి విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తన్నకు వినతి పత్రం అందజేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో సీఎం కప్- 2024 నిర్వహించి మారుమూల ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో ఎదిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా సీఎం కప్ నిర్వహణకు ప్రభుత్వం ఆరు లక్షల నుంచి పది లక్ష ల వరకు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంతో పాటు క్రీడలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. అదే విధంగా జిల్లా క్రీడల నిర్వహణకు సంబంధించిన తేదీలను ప్రకటించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ముత్తన్న సీఎం కప్ విజయవంతం చేయడానికి కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దినేష్, అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
29-11-2024


# హాస్టల్ లలో సమస్యలు పరిష్కరించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ, గురుకుల స్కూల్స్, సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ, గురుకుల స్కూల్స్, సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ, గురుకులాలు మరియు సంక్షేమ హాస్టలల్స్ దాదాపు 150 వరకు ఉన్నాయని వీటిలో 40 వేల మంది విద్యార్థుల వరకు విద్యను అభ్యసిస్తూ, అక్కడ అందించేటటువంటి భోజన సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారని అన్నారు. అయితే జిల్లాలో ఉన్న హాస్టల్లో ఎక్కువ శాతం హాస్టల్స్ లో సరైన మౌలిక సదుపాయాలు కూడా లేవని, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా సరిపడని గదులు గల హాస్టల్స్ కూడా లేవని, వీటితోపాటు శిథిలావస్థలో ఉన్న హాస్టల్స్ మరియు అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టల్స్ ఉన్నాయని, ఇందులో అరకొర సదుపాయాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్ని హాస్టల్లో సరైన బాత్ రూమ్స్ లేక, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక విద్యార్థులు తరచూ అనారోగ్యం బారిన పడటం వల్ల సరైన విద్యను అభ్యసించడం కూడా జరగడం లేదని, పలుమార్లు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం మాత్రం మారలేదని అన్నారు.

అదేవిధంగా యుఎస్ఎఫ్ఐ విద్యా ర్థి సంఘంగా సమస్య తీవ్రతను వ్యక్తపరచిన సందర్భంలో సంబంధిత శాఖ అధికారులు నానామాత్రపు తనిఖీలు నిర్వ హించడం సమంజసం కాదని అన్నారు. అదేవిధంగా ఇటీవలే మృతి చెందిన వాంకేడి ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందించాలని అలాగే నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ హాస్టల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అక్కడ అందించే భోజనంలో నాణ్యతను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నగర సహాయ కార్యదర్శులు సంతోష్, అజయ్, నగర నాయకులు విశాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఏఐటియుసి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నిలబడి, అవసరమైతే పోరాటాలు చేసైనా సరే కార్మిక హక్కులను సాధిస్తుందని యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియా సింగరేణి కాలనీలైన 1,2,3 జోన్ లలో గత ఐదారు సంవత్సరాలుగా రోడ్లన్నీ గుంతల మాయమయ్యి, అధ్వానంగా తయారైన క్రమంలో ఏఐటీయూసీ అభ్యర్థన మేరకు ఒకటి రెండు జోన్లలో బీటి రోడ్లు వేయడం జరిగిందని, కాంట్రాక్ట్ సమస్య వలన ఒకటవ జోన్ లో పనులు నిలిచిపోగా, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ చొరవ తీసుకొని ఏరియా జీఎం జి దేవేందర్ తో మాట్లాడి, తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా, మరో రెండు, మూడు రోజులలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యపై స్పందించిన ఏరియా జీఎం కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాలనీలలో డ్రైనేజ్ సమస్య, తదితర సమస్యలను త్వరలో పరిష్కరించేలా ఏఐటీయూసీ చొరవ చూపుతుందన్నారు.

# విచారణకు వెళ్లారు.. నగదుతో వచ్చారు..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

వివాదస్పదంగా మారుతున్న ఎక్సైజ్ అధికారుల తీరు బోధన్ మండలంలోని ఊట్ పల్లి గ్రామంలోని ఓ కల్లు బట్టిలో ఇటీవల ప్లాస్టిక్ కవర్ రావడంతో కల్లు ప్రియులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో పాటు పలు పత్రికల్లో వార్తలు రావడంతో బోధన్ ఎక్సైజ్ అధికారులు స్పందించారు. విచారణ కోసం కల్లు బట్టికి వెళ్లిన ఎక్సైజ్ అధికారి కల్లు బట్టి నిర్వాహకుడి వద్ద వెయ్యి రూపాయల లంచం తీసుకున్నట్లు సమాచారం. ఎక్సైజ్ అధికారికి వెయ్యి రూపాయలు ఇచ్చినట్లు రోజు వారి లెక్క పుస్తకంలో నిర్వాహకులు నమోదు చేశారు. ఈ విషయమై ఎక్సైజ్ శాఖ సీఐ పవన్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన అటువంటివి ఏమి జరగలేదని తెలిపారు. పత్రికల్లో వచ్చిన వార్తా ఆధారంగా కల్లు శాంపిళ్లు తీసుకెళ్లడానికి అధికారి వెళ్లారని పేర్కొన్నారు. 1000 రూపాయల వ్యవహారం తన దృష్టికి రాలేదని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పని తీరు రోజు రోజు ఆ శాఖను అబాసు పాలు చేస్తోంది.

# విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన బాలిక మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ ఆ విద్యార్థిని కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి యూఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల స్కూల్ విద్యార్థిని మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ గత నెల 30వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవ్వడం వలన 60 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన సందర్భంలో వారిని ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అయితే అందులో 9వ తరగతి చదువుతున్న శైలజ అనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వెంటిలేటర్ పై ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఉంచి చికిత్సను అందించిన, పరిస్థితుల్లో మార్పు రాలేకపోవడం వలన హైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారని అన్నారు. అయితే ఈనెల 25వ తేదీన శైలజ తుది శ్వాస విడిచిందని అక్కడున్న వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈ మృతికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ శైలజ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో, గురుకులాలలో, కేజీబీవీ లలో, ప్రభుత్వ పాఠశాలలో తరచూ అందించే భోజన నాణ్యతను పరిశీలించడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఇతర విద్యాశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు గణేష్, యుఎస్ఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం, అల్తాఫ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం స్పందించాలి

## చెవుల్లో పూలతో ఎస్ఎఫ్ఐ నిరసన

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక నందేవ్వాడలో చెవుల్లో పూలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా నిజామాబాద్ కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో, రెసిడెన్షియల్ గురుకులాలలో, కేజీబీవీ లలో ఫుడ్ పాయిజన్ లాంటి ఘటనలు చేసుకుంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య వల్లే విద్యార్థులకు నాసిరక బోజనలతో విరేచనాలయ్యి ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడిలో విద్యార్థినీ మరణం బాధాకరం అని అవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి జిల్లా అంతటా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేశ్, చక్రీ, నగర ఉపాధ్యక్షుడు ఆజాద్, నాయకులు సుశాంత్, అనిల్, సాయి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్ళ పంపిణీ



ముఖ్యఅతిథిగా హాజరై సైకిళ్లు అందజేసిన డీఈవో అశోక్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు తెలిపారు. ఇందులో భాగంగా మాక్లూర్ మండలం గొట్టుముక్కల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో దూర ప్రాంతం నుంచి వచ్చే బాలికలను గుర్తించి వారి చదువుకు ఆటంకం కలగకుండా రోజువారి అటెండెన్స్ నిమిత్తమై సహకారం అందించడంలో బాలికలను గుర్తించి వారికి వెల్జన్ సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ సహకారంతో ఏడు బాలికల సైకిళ్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, గౌరవ అతిథిగా మక్లూరు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోటరీ సంస్థ ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలు అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించడం అభినందనీయమని కొనియాడారు. తదనంతరం మాక్లూరు పాఠశాల, గొట్టుముక్కల పాఠశాల బాలికలకు ఈ సైకిళ్లను అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బాబురావు, పి. శ్రీనివాస రావు, భరత్ పటేల్, జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, రాజ్ కుమార్ సుబేదార్, తులసీదాస్ పటేల్, శ్రీకాంత్ జవహర్, గోవింద్ జవహర్, నర్సింగ్ రావు, పాఠశాల హెచ్ఎం తాళ్ల సచ్చిదానంద, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ టోర్నీ పరిశీలకుడిగా డాక్టర్ స్వామి కుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ కు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పందిరి స్వామి కుమార్ టోర్నీ పరిశీలకులుగా నియమితులయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఈనెల 29 నుంచి డిసెంబర్1 వరకు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్లో జరుగునున్న ఈ టోర్నమెంట్ కు జడ్.పి. హెచ్.ఎస్ జాకోర, వర్ని మండల్ వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ స్వామి కుమార్ టోర్నీ పరిశీల కుడిగా వ్యవహరించనున్నారు. ఈ నియామకం పట్ల సెక్రటరీ నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, సీనియర్ హాకీ క్రీడాకారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# ఐద్వా ఫిర్యాదుకు స్పందించిన మెప్మా

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



శ్రీనిధి సమస్యలకు సంబంధించిన విషయంపై ఐద్వా చేసిన ఫిర్యాదుకు మెప్మా అధికారులు స్పందించినట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి బెజుగం సుజాత తెలిపారు. అమల్వాడి బాలాజీ సమైక్యలో ఉన్న శ్రీనిధి సమస్యపై ఐద్వా ఇటీవల ఫిర్యాదు చేయగా సంబంధిత అధికారులు స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. ఆర్పీ లేదనే కారణంతో శ్రీనిధి డబ్బులు వసూలు చేయకపోవడం వల్ల శ్రీనిధిలో లేని వారికి కూడా సమస్యగా మారిందనీ అన్నారు. అలాగే శ్రీనిధి వసూలు చేసిన కొంతమందికి డబ్బులు తీసుకొని ఓచర్లు ఇవ్వక పోవడంతో సభ్యులు ఆందోళనకు గురయ్యారన్నారు. కానీ వారి వద్ద బ్యాంకు స్టేట్మెంట్ ఉందని, మీరు ఎటువంటి ఆందోళనకు గురికా వద్దని సభ్యులకు స్టేట్మెంట్ చూయించారన్నారు. అయితే బుక్కులు లేని కారణంగా ఎవరు ఎంత అప్పు ఉన్నారో తెలువక శ్రీనిధి వెనుక పడుతుందని కారణం చూపెట్టారన్నారు. ఆ బుక్ ల జాడ కూడా త్వరలోనే తెలుస్తాం అని, గతంలో ఐద్వా ఇచ్చిన స్టేట్మెంట్లు 5 లక్షల రూపాయలు సివోలు,ఆర్పిలు కాచేశారని, ప్రజల్లో మా పరువు పోయిందని ఆర్పీలు, సి ఓ లు అన్నారని ఆమె వివరించారు. గతంలో ఐద్వా ఇచ్చిన స్టేట్మెంట్లో ఎక్కడ కూడా 5 లక్షల రూపాయలు ఆర్పీలు, సి ఓ లు కాచేశారని, మనం ఇవ్వలేదు కొన్ని పేపర్లు దాన్ని సృష్టించడం వల్ల ఆర్పీలు సి ఓ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనం ఇచ్చిన స్టేట్మెంట్లో డబ్బులు కట్టించుకుని ఓచర్లు ఇవ్వలేరు అనేదే మనం ఇచ్చామని, దీనివల్ల కొన్ని అనర్థాలకు దారితీస్తుందన్నారు. దీన్ని ఆర్పీలు, సి ఓ లు తప్పుగా అర్థం చేసుకోవద్దని అని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత స్పష్టం చేశారు. సమావేశం అనంతరం సభ్యులు అందరూ సమస్యను ఒక కొలిక్కి తీసుకొచ్చారని ఐద్వాకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ మళ్లీ ఒకసారి శ్రీనిధితో సంబంధం లేని పది గ్రూపులకు కచ్చితంగా ఐద్వా అండగా ఉండి లోన్లు వచ్చేటట్టు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నగర కార్యదర్శి వనజ, మెప్మా సిబ్బంది హాజరయ్యారు.

# బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావిస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట టాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. టాబ్ ఎంట్రీలలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినప్పటికీ, ట్రక్ షీట్లను తెప్పించుకోవడంలో, టాబ్ ఎంట్రీలు చేయడంలో జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. బిల్లుల కోసం రైతులు నిరీక్షించే పరిస్థితి ఉత్పన్నం కాకుండా సత్వరమే ఆన్లైన్లో వివరాలను నమోదు చేసేలా పర్యవేక్షణ చేయాలని స్థానిక తహశీల్దార్ కు బాధ్యతలు పురమాయించారు. ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలను ఆరా తీసిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం బస్తాలు తరలించిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, వారు నష్టపోకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలించిన రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



# ఎన్.ఎస్.యూ.ఐ. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో ఎన్.ఎస్.యూ.ఐ. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్.ఎస్.యూ.ఐ. బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఖాజాపూర్ గ్రామంలో సన్ రైజ్ ఆసుపత్రి సహకారంతో ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్, పల్స్ టెస్ట్ లు చేపట్టి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.



TIMES OF VARTHA (29-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/29/2024 6:18 AM Page 4



# 3 రోజులలో వరిధాన్యం నగదు రైతుల ఖాతాలలో జమ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేసి, సంబంధిత రైతుల ఖాతాలలో 3 రోజులలోగా నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం కొంత మంది రైతులు తమ ఖాతాలలో నగదు జమ కావడంతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావుతో కలిసి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన తవుటం రాయమల్లుకు సంబంధించి 38.80 క్వింటాళ్ళ సన్నబియ్యంకు గాను 2 వేల 320 రూపాయల మద్దతు ధరతో 90 వేల 16 రూపాయలతో పాటు 500 రూపాయల బోనస్ సొమ్ము 19 వేల 400 రూపాయలు, ఆకటుకూరి కార్తీక్ రెడ్డికి సంబంధించి 101.20 క్వింటాళ్ళకు 2 లక్షల 34 వేల 784 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 50 వేల 600 రూపాయలు, మాయా శ్రీనివాస్ కు సంబంధించి 44.80 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 3 వేల 936 రూపాయలతో పాటు బోనస్ సొమ్ము 22 వేల 400 రూపాయలు, చందురాల జైపాల్ రెడ్డికి సంబంధించి 83.20 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 93 వేల 24 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 41 వేల 600 రూపాయలు జమ కావడం జరిగిందని వివరించారు. రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి, మద్దతు పొంది, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ రమేష్, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబటి చిత్రపటానికి నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు అంబటి వీరయ్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, చింతకాని ఎస్ఐ నాగుల నాగుల్ మేర , బాలసాని లక్ష్మీనారాయణ ,పొట్ల నాగేశ్వరరావు ,పూవాళ్ళ దుర్గాప్రసాద్ ,జమ్మల జితేందర్ రెడ్డి,నన్నక శ్రీనివాసరావు, కిలారి చిన్న బాబా, కిలారి మనోహర్,కొండపల్లి శేఖర్ రెడ్డి, గిరధావర్లు రఘు, జయ కృష్ణ ,పోలీస్సి బ్బంది, అంబటి వెంకటి ,కన్నెబోయిన సీతారామయ్య, వంకాయలపాటి లచ్చయ్య, సిలివేరు సైదులు, పావులూరి మల్లికార్జునరావు ,తేలు కుంట శ్రీనివాసరావు,పగిడిపల్లి ఏసు ,కాంద్ర పిచ్చయ్య, నల్లమోతు శేషగిరి, వంకాయలపాటి సత్యనారాయణ, కంభం వీరభద్రం ,ముత్తి నేని వెంకటేశ్వరరావు, సామినేని బాబురావు , అంబటి సైదేశ్వర రావు, తోటకూరి వెంకట నరసయ్య , రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, జర్నలిస్టులు చావ అరుణ్ కుమార్, అలవాల వెంకట నరసయ్య, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, బైరబోయిన హనుమంతరావు, బైరు వెంకటేశ్వర్లు, వెచ్చ మంగపతి రావు, నారగాని శ్రీను ,ఆలస్యం బసవయ్య, ఆలస్యం శ్రీను ,కుటుంబ సభ్యులు అంబటి ఆనందరావు ,అంబటి రాంబాబు ,అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు శ్రద్ధాంజలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఎస్ శ్రీనివాసరావు ఫిజికల్ డైరెక్టర్ ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడేపల్లి ) పార్థీవదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా పిఆర్టియు అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు , కట్టా శేఖర్ విజయ అమృత రాజ్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఫిజికల్ డైరెక్టర్లు ఎస్ కె నాగుల్ మేరా ,గోనె సైదేశ్వర రావు , కంభం రాము, సిపిఎం నాయకులు తోటకూర వెంకట్ నరసయ్య , రౌతు అప్పారావు, మండల బిజెపి అధ్యక్షులు కొండ గోపి తదితరులు నివాళులర్పించారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సామాజిక విప్లవ కారులు, సంఘ సంస్కర్త, బడుగులకు విద్య ప్రదాత, బీసీల జాతి పిత మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే కేవలం బడుగు బలహీనవర్గాలకె సేవ చేయలేదని గుర్తు చేశారు. సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరి గురించి పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల పేదలకు, వితంతువుల కొరకు, ఎస్సీ ఎస్టీ బిసి ఇలా ప్రతి జాతి కొరకు, ప్రతి కులం వారి కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని గుర్తు చేశారు. తన భార్యకు విద్యను నేర్పి తన భార్యను భారత దేశ ప్రథమ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజం బాగుపడాలంటే మహిళా చైతన్యం ముఖ్యమని, మహిళా చైతన్యం విద్యతోనే సాధ్యమని గ్రహించి ఆ విధంగా మహిళలకు విద్యను నేర్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు అన్నారు. మహిళలు బాగు పడితే కుటుంబం బాగు పడుతుందని అని చెప్పి తన భార్య ద్వారా మహిళలకు విద్యను నేర్పిన విద్య ప్రదాత భారతదేశ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశానికొక గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ధర్మనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, గురుచరణం, వాసం జయ, రుక్మిణి, సత్యనారాయణ, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## పాతర్లపాడులో తెలుగుదేశం సభ్యత్వ నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం రోజున చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలో టిడిపి ఖమ్మం జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్ గోపాల్ రావు మండల నాయకులు తేలు కుంట్ల శ్రీనివాసరావు పెంట్యాల రామారావు మల్లెల సత్యనారాయణ మరియు ఆయా గ్రామాల నాయకులు కూచిపూడి సతీష్ ,ఏటుకూరి రవి ,ఎస్ అప్పారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు తాళ్లూరు శేషయ్య ,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, 2004 నుంచి 2006 వరకు రెండు సంవత్సరాలకు వంద రూపాయలు టిడిపి సభ్యత్వం చేరితే ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల బీమా సౌకర్యం పార్టీ కల్పించిందని అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు తెలియజేసి మండలంలో భారీగా సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ నూతన నిర్మాణ కమిటీకి మాదిగ జాతి సమస్తం సిద్ధం కావాలి

### ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్ మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



లచ్చగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా డాక్టర్ కట్ట వెంకటేశ్వర్లు ఎం.ఎస్.పి మండల అధ్యక్షులుమాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గారి ఆదేశం మేరకు 3/12/2024 తారీఖున ప్రతి మండలంలోనూ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ కమిటీకి నూతన తరాన్ని ముందుకు రావాలని అలాగే ప్రస్తుత సమాజంలో కుల వ్యవస్థ జరుగుతున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ మన జాతి జెండా అయినా ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి ఒక్కరూ తమ భుజానికి ఎత్తుకొని ముందుకు నడవాలని ఎస్సీ కులాలలో ఉండబడే 59 ఉపకులాలకు సమన్యాయం జరిగే వరకూ వర్గీకరణ అడ్డుకునే వారికి ధీటుగా వారికి సరియైన గుణపాఠం నేర్పే విధంగా ప్రతి ఒక్కరు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొని వర్గీకరణ లక్ష్యాన్ని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుకోవడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొమ్ము జాన్ రాజు మాదిగ,మండల ప్రచార కమిటీ సభ్యులుజి జగజ్జీవన్ రావు, మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ , మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ , పగిడిపల్లి నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిజాంషుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ అమరులకు ఘన నివాళులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామానికి చెందిన రాజయ్య, రామయ్య,రాములు కార్మిక హక్కుల కొరకు చేసిన పోరాటంలో పోలీసు తూటాలకు తమ ప్రాణాలు అర్పించి అమరులైన మహోన్నత వ్యక్తులని కార్మిక నాయకులు వ్యాఖ్యానించారు.ఈమేరకు గురువారం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గల రామయ్య, రాజయ్య, రాములుల అమరవీరుల స్తూపం వద్ద గ్రామస్థులు, కార్మిక సంఘాల నాయకులు పూలమాలలు వేసి, కోవొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్బంగా పలువురు కార్మికసంఘాల నాయకులు మాట్లాడుతూ...కార్మికుల హక్కుల కోసం పోరాడిన రాజయ్య, రాములు, రామయ్యల పేర్లు చరిత్రలో చిరస్తాయిగా నిలిచిపోతాయని వారు అన్నారు. 69సంవత్సరాల క్రితం కార్మిక హక్కుల సాధనకై చేసిన పోరాటంలో భాగంగా పోలీసు కాల్పుల్లో వీరమరణం పొందిన ముగ్గురి పోరాట స్పూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.మజ్దూర్ సభలో సభ్యులుగా ఉన్న రాజయ్య,రామయ్య,రాములు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి హక్కులు సాధించుకున్న వీరులను ప్రతి ఏటా స్మరించుకుంటామని అన్నారు.మజ్దూర్ సభ కు గొప్ప వ్యక్తులైనటువంటి వివి గిరి, నాయిని నర్సింహారెడ్డి, సంతోష్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్,తాహెర్ బిన్ హందాన్ లాంటి వారు నాయకత్వం వహించారని గుర్తుచేశారు.నిజాంషుగర్ ఫ్యాక్టరీ వేలాది మందికి జీవనోపాధి కల్పించిందని దశాబ్దాల కాలం పాటు దేశవ్యాప్తంగా తీపిని పంచిన షుగర్ ఫ్యాక్టరీ మనుగడ ఉమ్మడి రాష్ట్రంలోని గత ప్రభుత్వాలు దెబ్బతీశాయని, నాటి నుండి నేటి వరకు పాలకుల కుట్రలకు, కుతంత్రాలకు ఫ్యాక్టరీ బలైందని గుర్తు చేశారు. ఇకనైనా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తిరిగి పునః ప్రారంభిస్తే వేలాది మంది కార్మికులకు,వ్యాపారస్తులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి ఉపేందర్,రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజయ్య మనుమడు తోటరాజశేఖర్,నాయకులు నర్సింలు గౌడ్, మల్కస్వామి,శ్రీనివాస్ గౌడ్,శాబుద్దీన్ రమేష్,బండారి నర్సింలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు, బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే స్వయంగా తన భార్యకు విద్య నేర్పించి, మహిళకొరకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి, మహిళలు చదువుకు కృషి చేశాడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని అనేక కార్యక్రమాలు, సమాజ హితం కొరకు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అంటురానితనం నిర్మూలించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య నేర్చుకోవాలని, బహుజనులు రాజ్యాధికారం కోసం ప్రయాణం చేసి, రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సోత్కు సుదర్శన్, గజ్జలి లక్ష్మణ్, నోముల ఉపేందర్ గౌడ్, ముల్కల రాజేంద్రప్రసాద్, రాంటెంకి దుర్గరాజు, నూతి అంజయ్య, నీలం శ్రీనివాస్, బైరాజు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస, గొర్రె రాజేంద్రప్రసాద్, మారు రమేష్, ఎండి నజీర్, ఎండి జావిద్ ఖాన్, సాదుల విద్యాసాగర్, ఎండి ఆఫీస్, వాసాల సాగర్, బండి రవి, సిరిపురం గణేష్, అట్లా భీమయ్య లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికైన మోడల్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు ఎంపికైయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గురువారం మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మోడల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో పాఠశాల పదో తరగతి విద్యార్థి యు శారద, 9వ తరగతి విద్యార్థి ఎన్ శారద, 8వ తరగతి విద్యార్థి ఏ శౌర్యతేజ లు కలరు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/29/2024 6:18 AM Page 5



## యుజిసి విద్యార్థులకు బంపర్ ఆఫర్

అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వెసులుబాటు కల్పించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) ఒక కొత్త ప్రణాళికను రూపొందించింది. డిగ్రీ కోర్సులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న నిర్ణీత కాల వ్యవధికి బదులుగా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇక తమ చదువును తక్కువ కాలంలో లేదా మరింత ఎక్కువ కాలంలో పూర్తి చేసేందుకు వీలుగా ఉన్నత విద్యా సంస్థలు అవకాశం కల్పించనున్నాయి. ఈ వారంలో జరిగిన సమావేశంలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం శీఘ్ర డిగ్రీ ప్రోగ్రామ్(ఎడిపి), పొడిగించిన డిగ్రీ ప్రోగ్రామ్(ఇడిపి) అందచేసేందుకు ఉన్నత విద్యా సంస్థన్పాటించాల్సిన నియమ నిబంధనలను యుజిసి ఆమోదించినట్లు యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్ తెలిపారు. ఎడిపి లేదా ఇడిపి కింద కోర్సు పూర్తి చేసినప్పటికీ ప్రస్తుతం అమలులో నిర్ణీత కాల వ్యవధి డిగ్రీ కోర్సుకు సమానంగా వాటి అర్హత ఉంటుందని, పై చదువులకు, ఉద్యోగ నియామకాలకు ఈ డిగ్రీల విలువ అంతే సమానంగా ఉంటుందని ఆయన తెలిపారు. తమ అభ్యాస నైపుణ్యాల ఆధారంగా విద్యార్థులు తమ విద్యాభ్యాస కాల వ్యవధిని తగ్గించుకోవడం లేదా పెంచుకోవడం చేయవచ్చని ఆయన తెలిపారు. ఎడిపి ద్వారా విద్యార్థులు మూడేళ్లు లేదా నాలుగేళ్ల డిగ్రీని త్వరితంగా పూర్తి చేయవచ్చని, వారికి ప్రతి సెమిస్టర్‌కు అదనపు క్రెడిట్స్ ఉంటాయని ఆయన తెలిపారు. అదే విధంగా ఇడిపి కింద విద్యార్థులు తమ డిగ్రీ కాల వ్యవధిని పొడిగించుకోవచ్చని, వారికి ప్రతి సెమిస్టర్‌కు తక్కువ క్రెడిట్స్ పడతాయని ఆయన వివరించారు. ఈ ప్రోగ్రామ్స్‌కు అర్హులయ్యే విద్యార్థులను నిర్ణయించేందుకు ఉన్నత విద్యా సంస్థలు కమిటీలను ఏర్పాటు చేస్తాయని ఆయన తెలిపారు.

# ఏరియాలోని కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





సింగరేణి ఏరియాలో అపరిష్కృతంగా ఉన్నటువంటి కార్మికుల సమస్యలను ఓడిన సంఘాలు ఇచ్చినట్లు వినతి పత్రాలు ఇవ్వకుండా ఈ స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం యాజమాన్యంతో ఒప్పించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్‌లు గురువారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కేకే ఓసిపి లో గత కొన్ని సంవత్సరాలుగా క్వార్టర్ లేని కార్మికులకు మునిసిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించడం లేదని, కాసిపేట-1, కాసీపేట- 2 గనులకు వెళ్లే రహదారి వెంబడి వీది దీపాలు ఏర్పాటు చేయాలని, చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లను సివిల్ కార్మికులతో పాటు సర్ఫేస్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ వెంటనే ఇప్పించాలని, కార్మికులకు నాణ్యమైన స్పేర్ పార్ట్స్ ఇవ్వాలని అదేవిధంగా బూట్లు,హెల్మెట్, పర్సు వంటి వస్తువులు భద్రపరుచుకునేందుకు సేఫ్టీ లాకర్లను గనులపై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏరియాలోని క్లరికల్ సిబ్బందికి కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కొరకు స్కానింగ్ సౌకర్యం ఏర్పాటుతో పాటు కేకే-1 డిస్పెన్సరీలో వైద్య సేవలు మెరుగుపరిచేలా డాక్టర్ల సంఖ్యను పెంచి, రక్తపరీక్షలు ఫిజియోథెరపీ వంటి సేవలను ఏర్పాటు చేయించాలని, ఆసుపత్రిలో వార్డ్ బాయ్ అవసరం ఉండగా వేరే ఏరియాకు పంపించడం ఆపివేయాలని,వారికి ఇవ్వాల్సిన యూనిఫామ్ ఇవ్వాలని, క్వార్టర్ కౌన్సిలింగ్ ను ప్రతి నెల ఒక నిర్దిష్టమైన తేదీన ఏర్పాటు చేయించాలన్నారు. కాసీపేట-1ఏ గనిపై బైక్ షెడ్, రెస్ట్ హాల్ వంటివి ఏర్పాటు చేయాలని, ఏరియాలో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయించాలని, స్క్రాప్ దొంగతనాలు జరుగుతున్నందున సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, గత 2,3 సంవత్సరాలుగా నింపని సిఎస్ఎల్ పోస్టులను భర్తీ చేయాలని, మహిళా కార్మికులకు గనులపై రెస్ట్ హాలు, వాష్ రూమ్ ల సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల వేతనాలు 7వ తేదీ లోపు చెల్లించి, రక్షణ పరికరాలు ఇప్పించాలని, యాజమాన్యంను ఒప్పించాలని కోరారు. ఏరియా పలు కార్మిక సమస్యలను పరిష్కరించాలన్నారు.

# దీక్షా దివాస్.. పూరస్కరించుకొని నోటు బుక్కుల పంపిణి

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన.. దీక్షదివాస్.. రోజును పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ బండరామారం లో విద్యార్థులకు తాటికొండ సీతయ్య నోటు బుక్కులు పంపిణి చేశారు.. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయానికి కెసిఆర్ గారి నాయకత్వం లో సబ్బండవర్గాల ప్రజలు తిరుగుబాటు చేశారని.. కుల మతాలకు.. పార్టీ లకు అతీతంగా సాగిన ఈ పోరాటంలో కెసిఆర్ గారు చేసిన.. ఆమరణ నిరాహారదీక్ష.. దీక్షదివాస్.. ఒక చారిత్రకఘట్టం అని అలాంటి మహనీయున్ని. అతడు చేసిన పోరాటాన్ని యువతరానికి తెలియ చేయాల్సిన భాధ్యత మనందరి మీదవుందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్దగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.. 75 సంహత్సరాల రాజ్యాంగం విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని.. వాటిని గౌరవించాలని విద్యార్థులకు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ఎస్ ఇంచార్జీ హెడ మాస్టర్ ఫలస వెంకన్న.మాజీ ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య ఉపాధ్యాయ బృందం హకిమ్. కోటయ్య. గీత మరియు గ్రామ పెద్దలు.వెంకన్న. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల ప్రతిభ కళోత్సవ్ పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ సిఈఆర్ క్లబ్లో డిసెంబర్ 2న నిర్వహించా బాల ప్రతిభ కళోత్సవ్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు నేతకాని కోరారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు, చిన్నారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ట్యాలెంట్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్లాసికల్, జానపదం, సినిమా నృత్య పోటీలు, ప్యాన్సీషో, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ ముదారపు శేఖర్,అకాడమీ సలహాదారులు గుడికందుల రమేష్ లు పాల్గొన్నారు.

# డిసిపి తో సమావేశమైన ఫోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబావ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా డిప్యూటీ కమిషన్ ఆఫ్ పోలీస్ (డిసిపి) ఏ భాస్కర్, ఐపీఎస్ ను గురువారం ఆయన కార్యాలయంలో జిల్లా ఫోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ రాంబావ్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను బహుకరించారు. అనంతరం వారు జిల్లాలో చిన్న పిల్లలు, బాలికలు, మహిళలపై వివిధ రకాల వేధింపుల పట్ల చర్చించారు. మంచిగా నటిస్తూ కొందరు చిన్న పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని, బంధువులు, స్నేహితులు, ఇతర స్నేహితుల రూపంలో చుట్టూనే ఉంటూ, పిల్లలతో వికృత క్రీడలకు తెరలేపుతున్నారని, ఇలాంటి వారి నుండి చిన్న పిల్లలను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని వారు అభిప్రాయపడ్డారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజలింగు మోతె, కాగితపు సునీల్ కుమార్ లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కార్మికులకు ఆర్థిక భారమైన పెర్క్స్ పై ఐటి మాఫీ కి సైతం చర్యలు చేపట్టాలని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ సారథ్యంలోని బృందం రాష్ట్ర మంత్రులను కోరారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ సారథ్యంలో గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి సింగరేణి కార్మికుల సమస్యలను వారికి విన్నవించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, 30,40 ఏళ్లు సింగరేణికి తమ అమూల్యమైన సేవలను అందించి రిటైర్డ్ అవుతున్న సింగరేణి ఉద్యోగికి కనీసం ఉండడానికి సొంత ఇల్లు సైతం ఉండడం లేదని, తమ రక్తాన్ని చెమటగా మార్చి, మన దేశానికి, రాష్ట్రానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికుడికి వృద్ధాప్యంలో సొంత ఇల్లు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ అయిన తర్వాత వచ్చిన డబ్బులు వారి పిల్లల పెళ్లిళ్లకే సరిపోతున్నాయని, రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో ఉన్నతమైన పథకాలను తీసుకువచ్చి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి కార్మికుల సొంతింటి కలను సైతం నిజం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. అదేవిధంగా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రకృతి విరుద్ధంగా పనిచేస్తూ, దేశానికి సేవ చేస్తున్న సింగరేణి కార్మికుల సంవత్సర కాలం పనిచేస్తే అందులో కనీసం 3, 4 నెలల జీతం ఇన్కమ్ టాక్స్ రూపంలో కొల్పోవలసివస్తున్నదని, కోలిండియాలో మాదిరిగా కనీసం పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరారు. గత 10 సంవత్సరాల్లో మెడికల్ అన్ఫిట్ల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం, వారి అనుబంధ టిబిజికేఎస్ లు కార్మికుల రక్తం తాగారని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులకు పూర్తి నమ్మకం ఉన్నదని, మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవలంటే 2 సంవత్సరాల మిగులు సర్వీస్ ఉండాలనే నిబంధన ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ ఉత్పత్తిలో దూసుకుపోతున్న సింగరేణికి ఒడిశాలోని నైనిలో సైతం 800 మెగావాట్ల సామర్థ్యం గల 3 సూపర్ సోనిక్ పవర్ ప్లాంట్లను కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐఎన్టియుసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో ఇంటి తాళం పగలగొట్టి స్కూటీని దొంగిలించిన దుండగులు

### బండి తో పాటు బంగారం, డబ్బులు ఎత్తుకెళ్లారంటున్న బాధితురాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ పాత సినిమా థియేటర్ దగ్గర ఇంటి తాళం పగలగొట్టి రూమ్ లో పెట్టిన టి ఎస్ 29 పి 9148 హొండా యాక్టివా ఎత్తుకెళ్లిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే షేక్ చాంద్ భీ తండ్రి ఉస్మాన్ 21-11-2024 గురువారం నాడు తన స్కూటీని ఇంట్లో పెట్టి ఇంటికి తాళం వేసి బంధువులే ఇంటికి వెళ్లానని తిరిగి 27 -11-2024 బుధవారం నాడు ఇంటికి వచ్చి చూడగా ఇంటి ఆవరణలో ఒక ఇనుప రాడ్డు కనిపించగా అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో సామాన్లు చిందరవందరంగా పడి ఉన్నాయని తెలిపింది. ఇంట్లో పెట్టిన యాక్టివా తో పాటు బీరువాలో పెట్టిన తులం బంగారం, పదివేల నగదు ఎత్తుకెళ్లారని ఏడవ సాగింది. నాకు ఒక వ్యక్తిపై అనుమానం ఉందని కచ్చితంగా చేసి ఉంటాడని తెలిపింది. గత వారం రోజులుగా నీ సంగతి చూస్తానంటూ నా మొబైల్ కి మెసేజ్ పెడుతున్నాడని బెదిరిస్తున్నాడని తెలిపింది. మద్దిరాల మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కమటం సాయి పై అనుమానం ఉందని వ్యక్తం చేసింది. తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని చెప్పింది.

# ఘనంగా ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తాం

### అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు నవంబర్ 30న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినమైన నవంబర్ 30న పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు, నిరుపేదలకు సుమారు వంద మంది పేదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరుగుతుందని, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదన ంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు మిత్రులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ కమిటీ ఎన్నిక

### తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ జానీ



టైమ్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జాని నూతనంగా ఎన్నికైన సందర్భంగా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక,జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ పాల్గొని నూతన అధ్యక్షులు షేక్ జాని నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అధ్యక్షులు షేక్ జానీ మాట్లాడుతూ. తనను నియమించిన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రెంటాల కరుణ కుమార్, రాష్ట్ర కార్యదర్శి డి ఎస్ యాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ముత్యాల బాలకృష్ణ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిరుమర్తి సైదులు, ఎండి సయ్యద్, ఎండి ఖయ్యుమ్, తాటికొండ సత్తిరెడ్డి, ఉయ్యాల లింగయ్య, లక్ష్మణులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ మాట్లాడుతూ నేను అసోసియేషన్ ఏర్పాటు చేయక ముందు తెలంగాణ,ఆంధ్రపదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో నెలకు ఐదు నుంచి పది యూట్యూబ్ న్యూస్ చానల్స్ సీఈఓ,ఎండి,చైర్మెన్ ల మీద రాజకీయ కోణంలో అక్రమ కేసులు నమోదు అయ్యేవని,అదే కాకుండా పీడీఎఫ్ దిన పత్రికల ఎడిటర్లు,రిపోర్టర్లు మీద యెన్నో కేసులు నమోదయ్యాయి అని నేను ఈ అసోసియేషన్ ఏర్పాటు చేశాక ఏ ఒక్క మండలం నుంచి మొదలు కొని జిల్లా,రాష్ట్ర,భారత దేశంలోని 29 రాష్ట్రాలలో అక్రమ కేసులు లెవ్వని ఎందుకంటే ఒక మహా వృక్షం యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ఏర్పాటుతో ఉమ్మడి కుటుంబం ఏర్పడ్డాదని, మరో ఒకటి రెండు నెలల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ యాజమాన్యాల సమస్యల డిమాండ్ల హామీల పై గొప్ప శుభవార్త చెప్పబోతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పోతరాజు వెంకన్న, అక్కనపెల్లి రాములు, పోతరాజు సురేష్,శేరి రామకృష్ణ,చవుడావరపు యశ్వంత్,గుజ్జ అనిల్,అంబటి ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎల్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయాలి

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ ఎ ఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళ పల్లి సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




నేడు తుంగతుర్తి లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్(ఐ ఎ ఎల్) రాష్ట్ర 2 వ మహాసభ పోస్టర్ ను తాళ్ళపల్లి సత్య నారాయణ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈనెల 30 డిసెంబర్ 1 న జరగనున్న రాష్ట్ర రెండో మహాసభల్లో హైకోర్టు న్యాయమూర్తులు అదే విధంగా సీనియర్ న్యాయవాదులు పాల్గొంటారని తెలియజేశారు. న్యాయవాదుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ మహాసభల్లో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎ ఎల్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ గుగులోత్ రాజారామ్ న్యాయవాదులు బి.సతీష్ బానోత్ ప్రతాప్ , పులి చెర్ల శ్రీనివాస్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రజలందరి బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




రహదారి భద్రత ప్రజలందరూ తమ బాధ్యతగా భావించాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం నిర్వహించిన సేఫ్ ఇండియా అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడంతో రోడ్డు ప్రమాదాలను నివారించాలని విద్యార్థులకు సూచించారు.మైనర్ డ్రైవింగ్లపై పోలీసుశాఖ అధిక దృష్టి సారించిందని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడంలో పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, స్వయంకృతాపరాధం వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ ను ఉపాధ్యాయులను, విద్యార్థిని విద్యార్థులను పట్టణ ఎస్ఐ రాజశేఖర్, విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపల్లి శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఇలియాజ్ ,సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్,ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
29-11-2024


# డేటా ఎంట్రీ పారదర్శకంగా జరిగేలా అధికారులు చొరవ చూపాలి

## మండల వాసులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారెంటీలను అర్హత కలిగిన లబ్ధిదారులకు అందించేందుకు దరఖాస్తులను రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.గ్రామ ప్రజలు వారికి కావాల్సిన పథకాలకు కూలంకషంగా దరఖాస్తులు నింపి అధికారులకు అందజేయడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా గ్రామస్థాయి నుండి మండల కేంద్రానికి దరఖాస్తులు చేరుకొన్న అనంతరం సేకరించిన వివరాలను ప్రభుత్వం ఆన్లైన్ లో నమోదపరచవలసిందిగా అధికారులు ఆదేశించడంతో అప్పటికప్పుడు అధికారులు హడావిడి చేసి కంప్యూటర్ ద్వారా డేటాను ఎంట్రీ చేసేందుకు పలువురు ప్రైవేటు వ్యక్తులను తీసుకొని డేటాను నమోదు చేసే క్రమంలో ఆపరేటర్లు చేసిన తప్పిదాల వల్ల ఆయా గ్రామాల్లో కొంతమంది పేద ప్రజలు వారికి అందాల్సిన పథకాలు ఆపరేటర్ల తప్పిదంతో అందుకోలేకపోయారు. సబ్సిడీ పథకాలు పొందేందుకు నెలలు తరబడి కార్యాలయాలు చుట్టూ తిరిగిన అధికారులు తమ చేతుల్లో ఏమీ లేదని,ప్రభుత్వం మళ్లీ అవకాశం ఇచ్చేవరకు వేచి చూడాలని చేతులు దులిపేసుకున్నారన్నారు.అది జరిగి సుమారు ఏడేనిమిది నెలలు గడవక ముందే, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం



బీసీ రిజర్వేషన్ అమలపరిచేందుకు తెరపైకి తీసుకువచ్చిన సమగ్ర కుటుంబ సర్వేను అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మంగా చేపట్టింది.ఈ సర్వేలో ప్రముఖంగా కుటుంబ,ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి అవకాశాలను సేకరిస్తూ ప్రభుత్వం ద్వారా గతంలో లబ్ధి పొందారా తదితర అంశాలను ఏన్యుమరేటర్ ద్వారా డేటా షీట్ లో నమోదు పరిచారు.ఆ తదుపరి సేకరించిన డేటాను చేయాల్సిందిగా గడువిధించడంతో అధికారులు మళ్లీ యధావిధిగా ప్రైవేటు ఆపరేటర్లను తీసుకొని డేటాను వారి ద్వారా ఆన్లైన్ చేయించడం జరుగుతుంది, దీనికి గతంలో ఆపరేటర్లు చేసిన తప్పిదం వలన పేద ప్రజలకు అందవలసిన ఉచిత గ్యాస్,ఉచిత కరెంట్ సబ్సిడీలు ఆన్లైన్లో నమోదు చేయకపోవడం వలన అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోయామని మండల ప్రజలు వాపోతున్నారు, ప్రస్తుతం సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ప్రక్రియ జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు గతంలో జరిగిన తప్పిదాలను జరగకుండా దృష్టిలో పెట్టుకొని ఈ ప్రక్రియను సమర్థవంతంగా ఎలాంటి తప్పులు లేకుండా జరిగేలా కృషిచేసి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చొరవ చూపాలని మండల ప్రజలతో పాటు,పలు రాజకీయ పార్టీల నాయకులు అధికారులను కోరుతున్నారు.

### అధికారుల తప్పిదం వల్ల సంవత్సరం నుంచి కరెంటు బిల్లు కడుతున్న : నంబూరు వెంకటేశ్వర్లు



మండల పరిధిలోని నారాయణ పురం గ్రామానికి చెందిన నంబూరు వెంకటేశ్వర్లు ప్రజా పాలన ద్వారా ఉచిత కరెంటు పథకానికి దరఖాస్తు చేసుకున్న కానీ అధికారులు చేసిన తప్పిదం వల్ల తనకి సంవత్సరం నుంచి ఉచిత కరెంటు అమలు కావడం లేదని బిల్ కడుతూనే ఉన్నానని, అధికారుల్ని అడిగిన తాము చేసేదేం లేదని వాపోయారని అన్నారు.

# హైదరాబాద్ మాలల సింహ గర్జన బహిరంగ సభ విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాల మహానాడు అంబేద్కర్ సంఘం నాయకులుగురువారంనిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు . ఆల్ఇండియా అంబేద్కర్స ంఘంరాష్ట్రఉపాధ్యక్షులు బంగారు మైసయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల ఉపకులాలకు చాలా అన్యాయంజరుగుతుందని మాలలు 30 లక్షలు ఉన్నాగాని మాలలను చిన్న చూపు చూస్తున్నారని మాలల ఐక్యత కోసం మాలల ఆత్మగౌరవం కోసం హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభ కోసం గత 15 రోజులుగా బాన్సువాడ డివిజన్లోని జూకల్ నియోజకవర్గం, బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతి మాల కుటుంబాన్ని మీటింగ్ ఏర్పాటు చేసి మాలల సింహ గర్జనసభకు ప్రతి ఒక్కరు తరలివచ్చి మన ఐక్యమత్యాన్ని రాష్ట్ర, కేంద్ర ,ప్రభుత్వాలకు,పార్టీల అధ్యక్షులకు మన సత్తాను చూపెట్టాలని, ప్రతి గ్రామంలో మాలకుటుంబ సభ్యులకు కోరాడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కాదు రాష్ట్రంలోని ఎస్సీలకు 17 శాతం ఉన్న రిజర్వేషన్ శాతాన్ని 20 ౨22 శాతం కు పెంచే విధంగా ఎస్సీ కులాలందరూ ఉమ్మడిగా ఉద్యమించి సాధించుకునే విధంగా మందకృష్ణ ముందుకు రావాలని మాల మహానాడు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్స్వాడమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, జిల్లాఅంబేద్కర్సంగంఉపాధ్యక్షులు గైని రవి ,అంబేద్కర్ సంగం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, అంబేద్కర్ సంగం మండల ఉపాధ్యక్షులు శివయ్య, బోర్లం మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సాయిలు, కాదులపూర్అంబేద్కర్ సంగం అధ్యక్షులు సురేష్ ,బోర్లం మాల మహానాడు కార్యదర్శి కోశాధికారి మన్నె గంగారాం ,పోతురాజు సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# దుండిగల్‌లో దీక్షా దివాస్ వేడుకలను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ తెచ్చుడో ... కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం 29 నవంబర్ 2009న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితే 9 డిసెంబర్ 2009 రోజున తెలంగాణ రాష్ట్రా న్ని సాధించుకున్నాం. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల కలల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే ప్రగతి పథంలో భారతదేశంలో అగ్రగామిగా నిలిపి చరిత్రలో నిలిచారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, కలిసి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుండిగల్ నందు దీక్షా దివాస్ వేడుకలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. కాబట్టి అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు..

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన 3 మంది 1) గణపతి-బేగంపేట్, 2) దేవి పార్వతి- కేపిహెచ్బి, 3) పురుషోత్తం రెడ్డి- కూకట్పల్లి, కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 1, లక్షల 52,500 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, అస్లాం, పిలై అరుణ్, బాలరాజు, కృష్ణ, అరుణ్, పర్వేజ్ , నరేందర్, శివ, రావుస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

# శివ రాజ్ దేశాయ్ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ దేశాయ్ మాజీ జెడ్పిటిసిఅంతిమయాత్రలో గురువారం పాల్గొనీ పాడే మోసిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ ,పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (మలిదశ ఉద్యమ ఫోరం బాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు), మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ , మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు అంజాత్ ఖాన్, నియోజకవర్గంసీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి,సీనియర్నాయకులు,జనార్ధన్ రెడ్డి,సెంట్రింగ్సాయిలు ,మాజీసదర్ దడిగే హైమద్ సెక్రటరీ సయ్యద్ మంజూరు, ట్రాన్స్పోర్ట్ అధినేత చిన్న, బీర్కూర్ బసవరాజ్ తదితరులు, పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 పెన్షన్ పథకం అమలు చేయాలి

## పేర్ల నాగయ్య అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 వేల పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలో తాహసిల్దారు గారికి వినతిపత్రం ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 55% మంది వ్యవసాయ కార్మికులుగా జీవిస్తున్నారని, వారికి ఎలాంటి రక్షణ లేదని, చాలీచాలని కూలి గింజలతో అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. సంవత్సరం మొత్తంలో పనులు దొరకక, అందులో దొరికిన రోజు సరి అయిన వేతనం లభించక చాలీచాలని కూలీలతో జీవిస్తున్నారని అన్నారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల మూలంగా తమ పిల్లలను బడికి పంపక బాల కార్మికులు గా మారుస్తున్నారని, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఆర్థికంగా లేకపోవడం మూలాన హాస్పటల్ కి వెళ్లి ఆరోగ్యాన్ని కాపాడుకోలేకపోతున్నారని ఆందోళన చెందారు. కావున ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులఇచ్చి, మూడు ఎకరాల్లోపు భూమి కలిగిన వారిని కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వారందరికీ వెంటనే సంవత్సరానికి 12,000 రూపాయల పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోవడంతో ఎన్నికలలో వారికి తగిన జవాబు లభించింది అన్నారు. మీ ప్రభుత్వం కూడా అమలు చేయకపోతే ప్రజలు సరైన సమయంలో స్పందిస్తారని హెచ్చరించారు. ఈ పథకాన్ని వెంటనే అమలు చేయకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్డలి నర్సయ్య , వేరుపుల లక్ష్మన్న, మామిడి సుధాకర్, రాయిల రాజ్ కుమార్, శీలం లింగయ్య, రాయపురం రామ్మూర్తి, ఆకారపు యాకూబ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివాలయం భూమి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డ్ వినాయక్ నగర్ (హరిజనవాడ) ప్రాంతంలో దండోరా సంఘం, జై భీమ్ సేన యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే సదాశివాలయం నిర్మాణానికి గురువారంఉదయంవేదపండితులు జపాల చంద్రశేఖర్ శర్మ మం త్రో చరణాల నడుమ భూమి పూజ మహోత్సవం చేపట్టగా, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ తో పాటు రైతుబంధు కామారెడ్డి జిల్లా పూర్వ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ముఖ్య అతిథులు హాజరై మార్గదర్శకం చేశారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, భక్తుల సంపూర్ణ సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివునికిఅత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయనిర్మాణానికి భూమి పూజ చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సదాశివాలయం ప్రతినిధులు, దండోరా సంఘం పెద్దలు కంతి పో చి రం, దుబ్బల బూదయ్య, దొబ్బల గంగాధర్ ,మురగళ్ళ సాయిలు, కళ్ళంపేట మొగులయ్య ,ఎర్రోళ్ల సాయిలు, బంగారు గాల్లో మొగులయ్య, బొంగు గంగారం, మ్యాటర్ గంగాధర్, ఎర్రోళ్ల పరువయ్య, పరువుగళ్ల ప్రకాష్, తోపాటు కాలనీవాసులు, మహిళలు, శివ భక్తులు, హిందూ బంధువులు, తదితరులు ,పాల్గొన్నారు.

# శివరాజ్ దేశాయ్ అంతిమయాత్రలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ దేశాయ్ వారి కుమారుడు రాజు దేశాయ్ లు నిన్న కారు ప్రమాదంలో మృతి చెందడంతో గురువారం శివరాజ్ దేశాయ్ స్వగ్రామం బస్వపూర్ కి వెళ్ళి పార్థివదేహాలకి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసులబాలరాజు ,పోచారం సురేందర్ రెడ్డి. .శివరాజ్ దేశాయ్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకుని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న పోచారం . శివరాజ్ దేశాయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శివరాజ్ దేశాయ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం .నియోజక వర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం తో ఉన్నారు.



### జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ని అభినందించిన

# ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలోఇంచార్జిగాబాధ్యతలు చేపట్టి ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు రవీందర్ చవాన్ గెలుపులో కీలక పాత్ర పోసించినందున గురువారం పార్లమెంట్ లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్లప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కి రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీముఖ్యనేతలు,పార్లమెంట్ సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ లోని గిరిజన భవన్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథి గా పాల్గొని జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పంజాల చైర్పసన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆద్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సి.పి.ఓ సుబ్బారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి,మునిసిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్. జి.ఓ అధ్యక్షులు రఫీక్, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/29/2024 6:18 AM Page 7

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
29-11-2024



# నాణ్యతలేనిది ప్రభుత్వానిక పట్టించుకోని అధికారులకా..

**శైలజ బాధిత కుటుంబానికి బాధ్యత వహించండి సీఎం...**

**విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



కేజీబీవీని మొదలుకొని వర్సిటీల వరకు ఉడికి ఉడకని భోజనం మెనూ తుంగలో తొక్కి విద్యార్థుల కడుపు మార్చుతున్న వైనం ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పే మాటలకు గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. కొన్నిచోట్ల చాలా మెత్తగా మధ్యాహ్న భోజనం తీరేది తినేందుకు విద్యార్థుల ఇబ్బందులు తింటే అస్వస్థత , ఆస్పత్రి పాలు పలు, ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి. ఒక వైపు నాసిరకం భోజనం వడ్డిస్తే సంబంధిత అధికారులపై చర్యలు, తప్పవంటూ ఇటీవల బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలలో నాసిరకం భోజనంతోని విద్యార్థులకడుపుమాడుస్తున్నారు కొమరం భీం జిల్లా వాకండి ఆశ్రమ పాఠశాలలో సెప్టెంబర్ 30న మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు అని తెలిసిందే వీరిలో శైలజ అనే గిరిజన విద్యార్థిని మృతి చెందింది. ఈ విషాద ఘటన మరువక ముందే మాగనూరు జడ్పీ పాఠశాలలో మళ్లీ అదే తీరుగా ఫుడ్ పాయిజన్ కావడం విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం చాలా బాధాకరమని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇకనైనా అధికారులు నామమాత్రపు తనిఖీలు కాకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షించాలని లేనియెడల తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్

**డిసెంబర్ 1న అమరుడు కిష్టయ్య 15వ వర్ధంతి**

**వరంగల్ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరీ సోమయ్య ముదిరాజ్**






టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్ర(మలిదశ ఉద్యమం) సాధనలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి డిసెంబర్ 1 వ తేదీన ఘనంగా నిర్వహించాలని అమరుడు కిష్టయ్య వర్ధంతి పోస్టర్ ను ముదిరాజ్ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరీ సోమయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ కుల సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ మలిదశ ఉద్యమంలో మన ముదిరాజ్ బిడ్డ పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ తొలి అమరుడు అని అన్నారు. ఆయన ఆత్మశాంతి కొరకు డిసెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కుల సభ్యులందరూ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మత్స్యశాఖ మండల అధ్యక్షులు బండారి శ్రీనివాస్, వర్ధన్నపేట మత్స్యశాఖ అధ్యక్షులు భూమా సుధాకర్, కులపెద్ద నారెల్లి సుధాకర్, ఇల్లంద కులపెద్దలు కొండ ఉప్పలయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి, ఉపాధ్యక్షులు మట్టెపెల్లి సుభాష్, కార్యదర్శి సంగినేని భీమరాజు, సుంకరి శ్రీనివాస్, బుస్స వెంకటనర్సు, నిమ్మన బోయిన పైడి, పాలబోయిన సాయికిరణ్, కొండ రాజ్ కుమార్, బొల్ల అజయ్, కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని, ప్రజా ఆరోగ్యమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు. గురువారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కులను మండలంలోని ఇల్లంద, కట్ర్యాల, చెన్నారం, నల్లబెల్లి, రాందాన్ తండా, ల్యాబర్తి, దమ్మన్నపేట, రామవరం, అంబేద్కర్ నగర్ గ్రామాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి మాట్లాడుతూ.....గత ప్రభుత్వం కంటే వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చాలా మెరుగైన పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న కొద్ది కాలంలోనే ఆపద్బాంధవుడిలా సీఎం రేవంత్ రెడ్డి ద్వారా అతి త్వరలో చెక్కులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కేఆర్



నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీభవన్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశం

**పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీభవన్‌లో గురువారం జరిగిన రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో కలిసి పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలు, వ్యూహాలు, కార్యక్రమాల గురించికొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఈసమావేశంలోతెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబు , కొండా సురేఖ , సహచర ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బీర్కూరు మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు బీర్కూరు మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా దుర్గం శ్యామల శ్రీనివాస్ తోపాటు పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు కానున్న సభా ప్రాంగణాన్ని బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి . ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,ఉన్నారు.

**తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగాల సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో**

# పూలే 129వ వర్ధంతి వేడుకలు..

**బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్ బీసీ భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 129వ వర్ధంతి సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలు, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర, టీజీఎస్పీడీసీఎల్ సెక్రెటరీ డాక్టర్ చంద్రుడు, స్టేట్ ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, కూకట్ పల్లి వాస్తవ్యులైన, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలు, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం కల్పించి, భారత దేశంలో మహిళల విద్య కోసం మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పి మహిళలను విద్యావంతులుగా తయారుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు..



# జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు...

**నివాళులు అర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి వారి వర్ధంతి సందర్భంగా పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘసంస్కర్త, దిగువ కులాల సమాన హక్కుల కొరకు ,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం , మహిళా విద్య కోసం పోరాడిన వ్యక్తి అని,భారత దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన జ్యోతిరావు పూలే దంపతులు అని అన్నారు. నేటియువ తరం జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు ,మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, ప్రవీణ్, విక్రమ్, కిరణ్, విద్యాసాగర్, రవీందర్రావు, బాబు, రవి, శ్రీనివాస్, బద్రి, లడ్డు, మాధవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా ఆల్విన్ కాలనీ కాంగ్రెస్ నాయకుడు సంతోష్ బిరాదర్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ బిరాదర్ జన్మదిన శుభ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ లు సంతోష్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, వాసుదేవరావు, పోశెట్టిగౌడ్, భారత్ గౌడ్, శ్రీధర్, ఉమేష్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచన విద్యార్థులను జిల్లా స్థాయికి అధికారులు ఎంపిక చేశారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బొంత కృతిక జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్, ఉపాధ్యాయులు మదన్మోహన్, కళ్యాణి ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు రంగా అనిల్ మాట్లాడుతూ..... విద్యార్థులు చదువుతోపాటు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**మహాత్మ జ్యోతిరావు స్ఫూర్తితోనే తెలంగాణలో బీసీ కుల గణన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం : జక్కి శ్రీకాంత్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, మాస్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దపాక రవీందర్ హాజరై, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని అన్నారు. సత్యశోధన సమాజ్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించిన మహనీయుడు పూలే అని, మహిళలకు వితంతువులకు సామాజిక విప్లవాల ద్వారా స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించిన జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి బీసీ కుల గణన మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితోనే చేపట్టడం జరిగిందని, బహుజనులను రాజ్యాధికారం వైపు తీసుకురావడంలో పార్టీ కట్టుబడి ఉందని పూలే ఆశయ సాధనలో పనిచేయాలని అన్నారు. విద్య ద్వారానే ప్రజల అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, సీనియర్ నాయకులు బిర్రు కుమారస్వామి, యూత్ నాయకులు రమేష్, ప్రశాంత్, సురేష్, శ్రీనివాస్, లక్ష్మీ, కళ్యాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక సంఘ సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. సమాజంలోని సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా , స్త్రీ పురుష సమానత్వంకై కృషి చేసిన మహనీయులు జ్యోతిరావ్ పూలే. ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడన్నారు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు. జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించారు. ఈయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి జంటగా భారతీయు చరిత్రలో నిచ్చారు. ప్రతి ఒక్కరు మన భారత ప్రథమ సామాజికతత్వవేత్త అయిన పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుట్ల సైదులు, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, దేసోజు మధు,పోలేబోయిన లింగయ్య జాజుల సామేలు, దర్శనపు కృష్ణమూర్తి, దోమలపల్లి గోవర్ధన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే కేసులా?

మొదటి పేజీ తరువాయి)..

పనిచేస్తున్నారు. చోటే భాయ్‌కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా.. విశ్రమించకుండా పని చేస్తున్నారు! ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు! రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు! హైడ్రా మంచిదంటారు, మూసీ కావాలంటారు! ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు! పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా, చప్పట్లు కొడతారు! తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది! జాగ్రత్తగా! భద్రంగా!" అని కేటీఆర్ బీజేపీ నేతలపై విమర్శలు గుప్పించారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలి

మొదటి పేజీ తరువాయి)..

వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారనీ, వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం

మొదటి పేజీ తరువాయి)..



సూచించారు. ఎక్కువ ఆదాయం వచ్చే వ్యాపార పంటల వైపు దృష్టిసారించాలని చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి కావడం అదృష్టమన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి బతుకు జీవనం కోసం వలసలు పోయే ప్రజలు ఈ జిల్లాకే వలసలు వచ్చేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా.. ఆర్థిక వనరులు సమృద్ధిగా లేకపోయినా ఇప్పటికే ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. మిగిలిన రుణమాఫీ, రైతు భరోసా వంటి అంశాలపై 30వ తేదీన జరిగే రైతుల సభలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని తెలిపారు. మేము చేయలేకపోతే రైతుల కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరుతామని, మీరిచ్చిన అధికారం మీ కోసమే వినియోగిస్తామని అన్నారు.

## పాత పద్ధతిలోనే టెన్త్ మార్కులు

మొదటి పేజీ తరువాయి)..

పదవ తరగతి పరీక్షలలో ప్రస్తుతం ఉన్న గ్రేడింగ్ విధానానికి ప్రభుత్వం స్వస్తి పలికింది. దీని స్థానంలో గతంలో మాదిరిగానే మార్కులను వెల్లడించనున్నారు. పదోతరగతి ప రీక్ష ఫలితాల్లో 2014 వరకూ మార్కులు ఇచ్చే విధానం అమలులో ఉండేది. విద్యార్థులకు వచ్చిన ప్రైవేట్ పాఠశాలల మార్కెటింగ్ కోసం ప్రచారం చేసుకుంటున్నారనే ఆరోపణల నే పథ్యంలో మార్కుల స్థానంలో గ్రేడింగ్ విధానం తీసుకొచ్చారు. తొలిసారి 2014లో మా ర్కులు, గ్రేడింగ్ ఇచ్చారు. 2015 నుంచి కేవలం గ్రేడింగ్ మాత్రమే ఉండేది. 75 శాతం మా ర్కులు దాటితే వంద మార్కుల వరకూ ఎ గ్రేడ్ ఇచ్చే వాళ్ళు. అయితే, సిబిఎస్‌సి, ఇతర స్కూళ్ళు ఇప్పటికీ మార్కులు ఇస్తున్నాయి. కొన్ని పరీక్షలకు టెన్త్ మార్కులు కోరుతున్నారు. ఇవన్నీ సాంకేతిక సమస్యలు తెస్తున్నాయని భావించిన ప్రభుత్వం పాత విధానాన్ని తీసుకొచ్చినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ప్రతీ సబ్జెక్టులోనూ ఇప్పటి వరకూ 20 ఇంటర్నల్ మార్కులు ఉండేది. సంవత్సరంలో నాలుగు సార్లు జరిగే ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల ఆధారంగా ఈ మార్కులు వేస్తారు. దీనిపై పూర్తిస్థాయి పాదర్శకత లోపించిందనే ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారం 20 మార్కులూ వేసుకుంటున్నారని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఇంటర్నల్ మార్కులను తీసివేసినట్టు విద్యాశాఖ తెలిపింది.

# భువనగిరిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



పూలే వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని పూలమాలలు వేసి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



పూలే విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ తదితరులు



పూలే విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పట్టణ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ గ్రంథాల కమిటీ చైర్మన్

**విడివిడిగా కాంగ్రెస్ నేతల పూలే వర్ధంతి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేపూర్ చౌరస్తాలో కలిగి ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1873లో అతని అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని సత్యశోధన సమాజ్ ను ఏర్పాటు చేశారు అతని భార్య సావిత్రిబాయి పూలే భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలని ఎమ్మెల్యే కుమార్ రెడ్డి వివరించారు. విద్య యొక్క విష్వీకరణను సమర్ధించిన మొట్టమొదటి సంస్కరణ కర్త జ్యోతిరావు పూలే ఎమ్మెల్యే గుర్తు చేశారు పోలే భారత దేశ బాలికల కోసం 1848లో పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించాడని అంతేగాక వితంతుల కోసం గృహాలను స్థాపించిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని గ్లాసించారు. ఆయన ఒక సంఘసంస్కర్తగా సామాజిక తత్తువేత్తగా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహా యోధుడని అన్నారు ఎమ్మెల్యే వెంట నివాళులు అర్పించిన వారిలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఫోర్త్ సిటీ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్,బెండ శ్రీకాంత్ లు పాల్గొన్నారు. విడివిడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్రనాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,, జిల్లా గ్రంథాల కమిటీ చైర్మన్ అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, కుక్కదువు సోమయ్య లతో పాటు ఇతర పార్టీల నాయకులు, పూలే విగ్రహాన్ని పూలమాలవేసి ఇవాళ అర్పించారు. అనంతరం విడిగా కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ అవేస్ చిస్తీ లు పూలే విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పులి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



పోలే విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఆర్టీసీ బస్టాండును సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

**ప్రయాణీకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**జిల్లా కేంద్రంలోని బస్టాండ్ గుండా వివిధ జిల్లాల ఆర్టిసి డిపో బస్సులు ఆగిపోవాల్సిందే**

**త్వరలో ఆర్టీసీ ఆర్ఎం, ఆయా డిపో మేనేజర్లతో సమావేశం.**

టైమ్స్ ఆఫ్ వార్త -యాదాద్రి



ప్రయాణికుల సౌలభ్యం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ గత నాలుగు దశాబ్దాలక్రితం ఏర్పాటు చేశామని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం సాయంత్రం ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్, పరకాల, హనుమకొండ, వరంగల్, జనగామ, సూర్యాపేట, నల్లగొండ, వేములవాడ, దేవరకొండ ఆర్టిసి డిపోలో తో పాటు పోరుగున ఉన్న జిల్లాల ఆర్టీసీ డిపోలకు చెందిన ఆర్టీసీఎక్స్ ప్రెస్ లు, డీలక్స్ ఎక్స్ ప్రెస్, నాన్ స్టాప్ బస్సులలో ప్రతిరోజు 65 వేల మంది ప్రయాణికులు ప్రయాణించే వారే కాకుండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం అనేకమంది ప్రయాణికులు ప్రయాణించేవారు.



రాను రాను ఆర్టీసీ అధికారులు ఆలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా, 80 శాతం ఆర్టీసీకి చెందిన అన్ని రకాల బస్సులు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కు రాకుండా హైవే బైపాస్ రోడ్ ద్వారా నేరుగా వెళ్ళిపోతున్న ఆర్టీసీ అధికారులు నేటికీ చర్యలు తీసుకోక పొడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతేగాక హైదరాబాద్ సికింద్రాబాద్ డిపో నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే వందలాది బస్సులు భువనగిరి ఆర్టీసీ డిపోకు రాకుండా నేరుగా వెళ్లిపోవడంతో , భువనగిరి, యాదిగుట్టతో పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అతి పురాతనమైన భువనగిరి బస్టాండ్ నిరాధారణకు గురవుతుందని విచారం వ్యక్తపరిచారు. రాను రాను భువనగిరి బస్టాండ్ ఆటో రిక్షాలకు, ప్రైవేట్ ఫోర్ వీలర్ వాహనాలకు నిలయంగా మారిందని అనేకమంది ప్రయాణికులు వాపోయారు. ముఖ్యంగా ప్రయాణికుల సౌకర్యార్థం కోసం కనీసం మంచినీటి సౌకర్యం లేదని, ప్రైవేట్ హ్యాకర్లు నిశిరేఖ బస్సులను బస్సులలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తమ దృష్టికి వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.. ఆర్టీసీ బస్టాండ్ లో పేరుకు మాత్రం ఇద్దరు కంట్రోలర్స్ ఉన్న వారు ప్రేక్షక పాత్ర వహిస్తుంటారని, పోలీస్ బీట్ లేకపోవడంతో పిక్ పాకెట్స్ దొంగలు ప్రయాణికులను దోసుకుంటున్నారని, బస్టాండ్ లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఎత్తుకుపోతున్నారని ప్రయాణికులు వాపోయారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం హర్షనీయమని ప్రయాణికులు అన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణాన్ని పరిశీలించి నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేయడం హర్షనియమన్నారు. మారు మూల గ్రామాల నుండి వచ్చి భువనగిరిలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు నిత్యం సాయంత్రం కాగానే బస్సుల కోసం అనుభవిస్తున్న బాధలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అన్ని డిపోల బస్సులు భువనగిరి బస్టాండ్ లో కంట్రోల్ వద్ద సంతకం చేసి పోకుంటే తమ దృష్టికి తెస్తే సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆ యా డిపోల మేనేజర్లపై చర్యలు తీసుకోవడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు బస్టాండ్ లో కొత్త వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

### కులం పేరుతో దూషించిన మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్ పై

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**కేసు నమోదు చేసి విచారిస్తున్న భువనగిరి ఏసిపి రవి కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్

భువనగిరి మండలం నవాత్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్ తో పాటు మరో వ్యక్తి సురుపంగా మహేందర్ లపై భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు 26,27 తేది లలో నమోదు అయింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భువనగిరి మండలం నవాత్ పల్లి గ్రామానికి చెందిన అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రజా పరిషత్ మాజీ ఎంపీపీ గా విధులు నిర్వహించాడు. జరగబోవు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తాను బరిలో ఉ ండబోనున్నానని అందుకుగాను మాట్లాడేందుకు అతన్ని నవాత్ పెల్లి గ్రామం నుండి భువనగిరి శివారులో కలిగి ఉన్న ఢిల్లీ దాబా దగ్గరికి పిలిపించాడు. అప్పటికే ఆ ప్రదేశంలో మరో నలుగురు ఉన్నారు. వారందరూ కలిసి సమీపంలోని మద్యం షాపు నుండి మద్య తెప్పించుకుని సేవించారు. వారందరూ కలిసి మాట్లాడుకుంటూ మాట్లాడుకుంటూ జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో తాను సర్పంచ్ గా బరిలో పోటీ చేయ బోతున్నానని అందుకు నాకు ఓటు వేసి గెలిపించేందుకు సహకరించాలని అతికం లక్ష్మీనారాయణ గౌడ్ కోరగా సురపంగా భాస్కర్ తండ్రి మల్లయ్య గ్రామము నవత్ పల్లి అందుకు నిరాకరిస్తూ భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మద్యం మత్తులో ఉన్న మాజీ ఎంపీపీ,బీఆర్ఎస్ నాయకుడు ఆతికం లక్ష్మీనారాయణ గౌడ్, కోపోద్రిక్తుడై భాస్కర్ పై అవమానకరంగా వ్యవహరిస్తూ మీ మాదిగ జాతి అంతా ఇంతేరా..మాదిగ లంజె కొడుక. మీ మూలంగానే గతంలో నేను సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయాను రా అంటూ అసభ్యకరంగా నతో ప్రవర్తించాడని భువనగిరి టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో స్వయంగ భాస్కర్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా అతికం లక్ష్మీనారాయణ గౌడ్ వెంట ఉన్న మహేందర్ తన కాలర్ పట్టుకుని అవమానకరంగా తిట్లు తిట్టాడని, అనంతరం ఆ ప్రదేశం నుండి తప్పించుకున్నాడని భాస్కర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ సంఘటన జరిగినా మరుసటి రోజు అనగా 27-11-2024 న కంబాలపల్లి ఆంజనేయులు తండ్రి ముత్తయ్య అను అతను సుమారు ఉదయం 11 గంటలకు భాస్కర్‌ను పిలిపించి 26 తారీకు రాత్రి అతికం లక్ష్మీనారాయణ గౌడ్ నీతో వ్యవహరించిన తీరు, కులం పేరుతో దూషించడం సరికాదాటూ సర్ది చెప్పేందుకు ప్రయత్నించగా సదరు సిరిపంగ భాస్కర్ నిరాకరించి నేరుగా భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అతికం.లక్ష్మీనారాయణ గౌడ్ తో పాటు అతని వెంట ఉన్న మహేందర్ ల కేసునమోదు చేయాలంటూ ఫిర్యాదు చేశాడు. అందుకు భువనగిరి టౌన్ అధికారులు క్రైమ్ నెంబర్ 463/2024, అండర్ సెక్షన్ 352,బిఎన్ఎస్ మరియు సెక్షన్ 3(1), సి (ఆర్),(ఎస్) ఆఫ్ ఎస్సి ఎస్టి అట్రాసిటీ యాక్ట్ 1989 అనుసరించి కేసు నమోదు చేశారు. అతికం లక్ష్మీనారాయణ గౌడ్ తో పాటు అతని వెంట ఉన్న మరో నిందితుడు మహేందర్ తప్పించుకపోయాడు. ఈ కేసును రాచకొండ భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066